విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



శుక్రవారం 26, జులై-2024 4 పేజీలు

రక్తదానంలో రికార్డ్ బ్రేక్ చేసి కావలి వైద్యులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా కావలి వైద్యులు రక్తదానంలోరికార్డ్ బ్రేక్ చేసి శభాష్ అనిపించారు.జులై 1 డాక్టర్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో 1273 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆల్టైమ్ రికార్డుగా నిలిచారు. ఇండియన్ మెడి కల్ అసోసియేషన్ కావలి,రెడ్‌క్రాస్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యుడు సేవాభావం కలిగి ఉండాలని వైద్యులకు ఆదర్శప్రాయంగా నిలి చారు. రక్తదానంలో ఆల్ టైం రికార్డ్ సృష్టించిన వైద్యుల బృందానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చొరవతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సచివాలయంలోని ఆయన చాంబర్లో సన్మానించారు. సేవా భావంతో మరింత చొరవగా ముందుకు దూసు కెళ్లాలంటూ వైద్య బృందాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్అభినందించారు.

పారిశుద్ధ్య విధుల్లో రక్షణ ఉపకరణాలు ధరించేలా చర్యలు

నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా రక్షణా ఉపకరణాలు ధరించేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ముందుగా ఆయా విభాగాల అధికారులను పరిచయం చేసుకున్నారు. వారి విధి విధాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ డివిజనులో ఉదయం 5 గంటల 30 నిమిషాలకు కార్మికుల మస్టర్ ముగించాలని సూచించారు. పారిశుద్ధ కార్మికులకు కేటాయించిన యూనిఫామ్, గ్లౌజ్, అప్రాన్ ,చెప్పులు, అవసరమైన పనిముట్లను పని ప్రదేశాల్లో తప్పనిసరిగా వినియోగించాలా చూడాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలు, ప్లాట్ల యజమానులను సంప్రదించి, వారి ప్రాంగణాలను స్వచ్ఛందంగా పరిశుభ్ర పరుచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక్కో ప్రాంతంలోని ఖాళీ స్థలాలను గుర్తించి గ్యాంగ్ వర్క్ ద్వారా జెసిబిల సహాయంతో పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ప్రథమ ర్యాంకు సాధించేందుకు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ ఆకాంక్షించారు, బహిరంగ ప్రదేశాల్లో, వీధుల కూడళ్లలో చెత్త వేసే వారిని గుర్తించాలని, చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించేలా వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ విభాగానికి అవసరమైన సమాచారాన్ని అందించి తోడ్పడాలని సూచించారు.చెత్త తరలింపు వాహనాలకు సమయాను కూలంగా మరమ్మత్తులు చేయించడం, శుభ్రంగా ఉంచుకోవడం క్రమం తప్పకుండా చేపట్టాలని, వెహికల్ షేడ్‌ను పరిశుభ్రంగా ఉంచుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ. సంపత్ కుమార్, ఈ.ఈ.లు సంజయ్, చంద్రయ్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. చైతన్య, వెటర్నరీ డాక్టర్. మదన్ మోహన్ రెడ్డి, జిజియాబాయి, శానిటేషన్ సూపర్వైజర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

డిసెంబర్ నెలాఖరుకు టిడ్కో గృహాలకు మౌళికవసతులు

కేంద్రం అనుమతించిన వేలాది ఇళ్లను నిలిపివేసిన వైసీపీ ప్రభుత్వం

ప్రతి మహిళ కుటుంబంతో ఆనందంగా ఉండేలా ఇళ్ల నిర్మాణం

అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి

విశాలాంధ్ర,-నెల్లూరు కార్పొరేషన్ : రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌళిక వసతుల కల్పన వచ్చే డిసెంబర్ నెలాఖరుకు పూర్తి చేసేలా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామనిఅసెంబ్లీ లో మంత్రి నారాయణ వెల్లడించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ..టిడ్కో గృహాలపై అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు పీజీవీఆర్ నాయుడు, వెలగపూడి రామకృష్ణ బాబు,తెనాలి శ్రావణ్ కుమార్,కొలికపూడి శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు..రాష్ట్రంలో 2014-2019 మధ్యకాలంలో నిర్మించిన టిడ్కో గృహాల ప్రాంతాల వారీ వివరాలు,విశాఖ జిల్లాలో పలు ప్రాంతాల్లో టిడ్కో ఇళ్లు,మౌళిక వసతుల కల్పనపై సభ్యులు ప్రశ్నలు అడిగారు..ఆయా ప్రశ్నలకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు...రాష్ట్రంలో 2014 నుంచి 2019 వరకూ నిరుపేదల కోసం టిడ్కో గృహాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు మంత్రి తెలిపారు...ప్రతి మహిళ తన కుటుంబంతో ఆనందంగా ఉండే ఇళ్లు కట్టాలని ఎంత ఖర్చయినా పర్వాలేదని సీఎం చెప్పారన్నారు.అమరావతి రాజధాని కోసం దేశవిదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ పేదలకు ఇళు ఎలా ఉన్నాయో అధ్యయనం చేసి ఇక్కడ ఇళ్లు కట్టినట్లు మంత్రి తెలిపారు. దీంట్లో భాగంగా టిడ్కో ద్వారా మొత్తం 7 లక్షల 1481 ఇళ్లను నించేందుకు కేంద్రం నుంచి అనుమతి తీసుకున్నట్లు మంత్రి సభకు వెల్లడించారు..వీటిలో 5 లక్షల ఇళ్లకు నాటి టీడీపీ ప్రభుత్వంలో పాలనాపరమైన అనుమతులు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు.మొత్తం 5 లక్షల ఇళ్లకు గాను 3 లక్షల 13 వేల 832 ఇళ్లకు టెండర్లు పిలవగా 77 వేల 371 ఇళ్లు పూర్తయినట్లు మంత్రి తెలిపారు..మరొక 89 వేల 671 ఇళ్లు 75 శాతం పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు..మరొక 49 వేల 329 ఇళ్లు 50 శాతం పూర్తి చేసామన్నారు...2,16,370 ఇళ్లు 2019 ఏడాదిలోపే చాలా వరకూ పూర్తి చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు..అయితే వైసీపీ ప్రభుత్వం 25 శాతం

2

జీవో నెంబర్ 117 రద్దు చేయాలి

విశాలాంధ్ర -ముత్తుకూరు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యూటీఎఫ్ పిలుపు మేరకు ముత్తుకూరు మండల యూటీఎఫ్ ఉపాధ్యాయులు ఎంపీడీవో లక్ష్మణరావుకు , అలాగే తహసిల్దార్ బాలకృష్ణారెడ్డి లకు గురువారం మెమొరాండం అందించడం జరిగింది. ఈ సందర్భంగా యూటీఎఫ్ నాయకులు మాట్లాడుతూ జీవో117 రద్దు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా తెలుగులో బోధన జరపాలని, ప్లస్ 2 పాఠశాల లో రెగ్యులర్ టీచర్లను నియమించాలని కోరుతూ మండల మండల విద్యాశాఖ అధికారి మధు సూదన్ కు బుధవారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండల యూటీఎఫ్ తరుపున మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో శశి కుమార్, అమర్ నాథ్,ఉమ,శ్రీదేవి, అహమ్మద్, నారాయణ, ఏడుకొండలు, చంద్రశేఖర్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ల డిప్యూటేషన్ రద్దు చేయాలని ధర్నా

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ల డిప్యూటేషన్ బదిలీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఎం పార్టీ రైతు నాయకులు ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీటీసీ కాకు విజయ సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషారైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన చేపట్టామన్నారు. వెనుకబడిన మెట్ట ప్రాంతంలో ఉన్న వైద్యశాలలో డాక్టర్లు కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలతో ప్రాంగణం దద్దరిల్లింది ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వైద్యశాలలు ఇప్పటికే మహిళా డాక్టర్ చిన్న పిల్లల డాక్టర్ మరికొందరు డాక్టర్లు డిప్యూటేషన్లపై ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ఇక్కడ ప్రజలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం 30 పడకల వైద్యశాల ను 50 పడకల వైద్యశాలగా మార్చినప్పటికీ వైద్యం అందించడంలో విఫలమందని విమర్శించారు ప్రభుత్వాలు మారిన ఆరోగ్య సామాజిక కేంద్రం దుస్థితి మాత్రం మారలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ సందర్శించడం వెంటనే జిల్లా అధికారులు పరిశీలించడం జరిగిందని వెంటనే ఇక్కడ డాక్టర్లు బయటకు బదిలీ చేయడం బాధాకరంగా విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే శాసనసభ్యులు కాకర్ల సురేష్ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బదిలీపై వెళ్తున్న డాక్టర్ ను ఆవి డిప్టేషన్ పై వెళ్లిన వారి డిప్యూటేషన్లు రద్దుచేసి ఉదయగిరి ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. లేకపోతే సిపిఎం రైతు సంఘం ప్రజా సంఘాలతో భారీ ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం సిపిఎం మండల కార్యదర్శి కోడె రమణయ్య, నాయకులు నాగరాజు వెంకటేశ్వర్లు నాయబ్ పెంచలయ్య స్థానికులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలకు మౌళికవసతులు

(మొదటి పేజీ తరువాయి)

కూడా పూర్తి కాలేదని కారణంతో 52 వేల 192 ఇళ్లను జాబితా నుంచి తొలగించినట్లు మంత్రి తెలిపారు.మొత్తం 104 మున్సిపాల్టీల్లో 2,61,640 ఇళ్లు ప్రారంభించినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఇక విశాఖపట్నం పద్మనాభ నగర్ లో 864 ఇళ్లకు టెండర్లు పిలిచి పూర్తిచేసామన్నారు మంత్రి..అచ్చినాయుడు గతంలోలో 4608 ఇళ్లు కేటాయించగా 3984 ఇళ్లకు టెండర్లు పిలిచి నిర్మాణాలు పూర్తి చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు...ములగాడ లో 504 ఇళ్లు కేటాయించగా 336 ఇళ్లు నిర్మాణాలు పూర్తయినట్లు చెప్పారు..కొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌళిక వసతుల కల్పన పూర్తి కాకపోవడంతో లబ్ధిదారులకు అందించలేదన్నారు..మొత్తంగా 3లక్షల13వేల832 ఇళ్లను డిసెంబర్ నెలాఖరులోగా పూర్తి చేయడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నట్లు మంత్రి పొంగూరు నారాయణ శాసనసభలో వివరించారు.

వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన

విశాలాంధ్ర-ముత్తుకూరు : కిషోర్ బాలికలకు పర్సనల్ హైజిన్ అనగా వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం మండల కేంద్రంలోని మధుర నగర్ లో ఉన్న ప్రధాని విద్యా మందిర్ లో 8, 9, 10 తరగతులు చదువుతున్న బాలికలకు గురువారం గుడ్డు టచ్, బ్యాడ్ టచ్ లో గురించే కాకుండా చైల్డ్ హెల్ప్ లైన్ 1 0 9 8 గురించి కూడా బాలికలకు అవగాహన కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఏ పరిస్థితిలో హెల్ప్ లైన్ ను బాలికలు ఉపయోగించుకోవచ్చు అందువల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించడం జరిగిందని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, మహిళ సంరక్షకులు, ఆరోగ్య సిబ్బంది, స్కూలు ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను సత్కరించిన కూటమి నేతలు

విశాలాంధ్ర-కావలి :ఎన్నికల సమయంలో కావలి తహసీల్దార్ గా విచ్చేసిన నగేష్ గారు తిరిగి బదిలీ అయ్యి కావలి నుండి వెల్లిపోతున్న సందర్భంగా కూటమి నేతలు ఆయనను సత్కరించారు.. తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, చవల రామకృష్ణ, గాదంశెట్టి వేణుగోపాల్, పల్లపు మోహన్, శివ, వేణు, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు బొబ్బ సాయి విఠల్, రామాంజనేయులు, వెంకటాద్రి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడిలా ..బుల్లెట్ బండి పై ఐఏఎస్ అధికారి నగర సందర్శనం

పారిశుద్ధ్య కార్మికులు, చెత్త తరలింపు వాహనాల డ్రైవర్ల ఇబ్బందులు స్వయంగా తెలుసుకున్న కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : ఐఏఎస్ అధికారి అంటే ఒక అసమాన్యుడు అని, ఆయనతో మాట్లాడటం సామాన్యమైన విషయం కాదు.. అని అందరూ అనుకుంటుంటారు.. ఐఏఎస్ అంటే అసమాన్యుడు కాదు.. సామాన్యుడే.. అని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ చెప్పకనే చెబుతున్నారు.. ఇంతకీ విషయం ఏమిటంటే.. నెల్లూరు నగరపాలక సంస్థకు పలువురు ఐఏఎస్ లో కమిషనర్లుగా వ్యవహరించారు. ఇటీవల నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సూర్యతేజ వర్కింగ్ స్టైలే వేరు.. ఐఏఎస్ లు కూడా సామాన్యులే అంటూ సూర్య తేజ ద్విచక్ర వాహనం ఎక్కి ప్రత్యక్షంగా నగర సందర్శనం చేశారు. గురువారం కమిషనర్ సూర్య తేజ బుల్లెట్ ఎక్కి నడుపుతూ నగరంలోని మారుమూల ప్రాంతాలను చుట్టి వచ్చారు. ముఖ్యంగా నగరంలోని మారుమూల ప్రాంతాలైన కోటమిట్ట, చేపల మార్కెట్ ప్రాంతం తదితర ప్రాంతాలను పరిశీలించారు.

కుక్కలగుంట వెహికల్ షెడ్ ను తనిఖీ చేసి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లతో కమిషనర్ సంభాషించారు. వాహనాల రిపేర్లు, చెత్త సేకరణ ఫ్లోరింగ్ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను వాహనాల డ్రైవర్లను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.

పెద్ద మార్కెట్ చేపల మార్కెట్, మటన్ మార్కెట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సమస్యలు, డ్రైను కాలువల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాత మున్సిపల్ వాటర్ లోని హెడ్ వాటర్ వర్క్స్ కేంద్రాన్ని పరిశీలించారు. తాగునీటి సరఫరా, నీటి నాణ్యతా పరీక్షల అంశాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. సమీపంలోని వీధి కుక్కల శస్త్ర చికిత్సా కేంద్రాన్ని తనిఖీ చేసిన కమిషనర్, వీధి కుక్కల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలను వెటర్నరీ వైద్యులు మదన్ మోహన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.

అనంతం స్థానిక మాగుంట లే అవుట్ లో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానికులతో మాట్లాడారు. మంచినీటి సరఫరా, నాణ్యత, ఇతర సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గురువారం నాడు ఆయన నగరమంతా బుల్లెట్ వాహనంపై తిరిగారు. సాక్షాత్ కమిషనర్ స్వయంగా వచ్చి కార్మికులు చెత్త తరలింపు వాహనాల డ్రైవర్ల సమస్యలు తెలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ సురేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఏ.ఈ లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు పట్టణంలోని స్థానిక గాయత్రి డిగ్రీ కాలేజ్ వద్ద గురువారం ఉదయం ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్న ఘటనలో కందుకూరు నుండి సింగరాయకొండ వెళుతున్న కార్ డ్రైవర్ నాగుల మళ్ళీ అంకమ్మరావుకు గాయాలయ్యాయి ఇతను కందుకూరు నుండి సింగరాయకొండకు వెళుతూ మధ్యలో ఆర్టీసీ బస్సును ఓవర్టేక్ చేస్తున్న తరుణంలో ఎదురుగా వస్తున్న కారణం ఢీకొట్టడం వల్ల అతను గాయాలు పాలైనట్లు అజాగ్రత్త వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు రూరల్ ఎస్సై నరేష్ తెలిపారు ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు

దొంతు శారదా బాలకృష్ణల నుంచి ప్రాణహాని-దొంతు గోపి



విశాలాంధ్ర -రాపూరు : వేంకటగిరి నియోజక వర్గం వేంకటగిరి హెడ్‌క్వార్టర్‌లో దొంతుశారీస్ బట్టల దుకాణం యజమాని గొంతు గోపిజిల్లా గ్రంధాలయ చైర్మన్ గొంతు శారద దంపతులపై దొంతు గోపి సంచలన వ్యాఖ్యలు చెసి ప్రెస్ మీట్ నిర్వ హించారు.దొంతు గోపి మాట్లాడుతు దొంతు శారదా, దొంతు బాలకృష్ణల నుంచి నాకు.నా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉంది.పట్టణంలో మానవ సేవె మాదవ సేవా ట్రెస్ట్ ద్వారా ఎన్నో సేవకార్యక్రమాల నిర్వహించానని,ప్రజలకు నేను చెసె కార్యక్రమాలకు మా బాబాయి దొంతు బాల కృష్ణ,గ్రంధాలయం చెర్మన్ గొంతు శారద అడ్డుపడుతున్నారని, రాజ కీయంగా నా ఎదుగుదలకు ఓర్వ లేక నన్ను అడ్డు తొలిగించుకోనెందుకు కుట్రపన్నారని సంచలనం అరోపణలు చేసారు.మీ ద్వార రాష్ట్రముఖ్య మంత్రికి,ఉప ముఖ్యమంత్రికి,స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకు తెలియజెసి వారు నస్పందించి న న్ను నా కుటుంబ సభ్యులను కాపాడాలని ప్రెస్ మీట్‌లో దొంతు గోపి సంచలన వ్యాఖ్యలు చేశారు.

పన్ను వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయండి - కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్థి పన్నుల వసూళ్లకై రెవెన్యూశాఖకు నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షించాలని కమిషనర్ సూర్య తేజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ శాఖ అధికారులతో కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 26 శాతం పన్నుల వసూళ్లు మాత్రమే జరిగాయని గుర్తుచేశారు. రెవెన్యూ అధికారులంతా పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని, పన్నులు చెల్లించని కమర్షియల్ భవనాలను గుర్తించాలని ఆదేశించారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. పన్ను వసూళ్ళలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. రెవెన్యూ అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

ఇందిరమ్మకాలనీలో సైడ్ కాలువలు నిర్మించాలి

విశాలాంధ్ర -నెల్లూరు : మండల కేంద్రమైన విడవలూరు లోని ఇందిరమ్మ కాలనీలో సైడ్ కాలువలు కావాలని గ్రామస్తులు కోరారు విడవలూరు సచివాలయంలో ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మార్టూరు శ్రీనివాసులు రెడ్డి చెముకుల కృష్ణ చైతన్య షెముకుల శ్రీనివాసరావు తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామంలోని అన్ని మంచిర్యాలలో అన్ని సమస్యలు త్వరలో తీరుస్తామని వారు తెలిపారు అలాగే సర్పంచ్ మాట్లాడుతూ మన్మధరావుపేటలో స్మశానానికి స్థలం కావాలని ఆయన కోరారు అలాగే సినిమా హాల్ సెంటర్లో డ్రైనేజ్ సమస్య ఉందని అది కూడా పరిష్కరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో సెక్రటరీలు ఉదయ్ హరిప్రసాద్ టిడిపి నాయకులు మాతూరు శ్రీనివాస్ రెడ్డి బెజవాడ గోవర్ధన్ రెడ్డి చెముకుల శ్రీనివాసులు చైతన్య తల్లిదండ్రులు పాల్గొన్నారు

జీవో నెంబర్ 217 ను రద్దు చేయడం హర్షణీయం

విశాలాంధ్ర- కొండాపురం : గిరిజన నేత జయంపు కనకయ్య గిరిజన మత్స్యకార సొసైటీ లకు నష్టం చేస్తున్న జీవో నెంబర్ 217ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు కొండాపురం మండలం గిరిజన మత్స్యకార సొసైటీ అధ్యక్షులు జయంపు కనకయ్య సాయి పేట గ్రామంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం తెచ్చినజీవో నెంబర్ 217 ను రద్దు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో3325 చిన్న తరహా సాగునీటి చెరువులు,23920 పంచాయతీ చెరువులు 118 రిజర్వాయర్ల సొసైటీలకు దక్కుతాయని తెలిపారు 217జీవోను రద్దు చేయడం వలన సమాజంలో తరతరాల నుండి చాపలు వేట వృత్తి చేసే గిరిజన సొసైటీలు మత్స్య సంపదని పెంచుకొని సాంఘికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి ఈ జీవో నెంబర్ 217రద్దు చేయడం చాలా సంతోషమని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి మాట్లాడుతూ జీవన వృత్తిగా చాపలు వేట చేస్తున్న గిరిజనులు యానాదులు ముఖ్యంగా జీవిస్తున్నారన్నారు. అలాంటప్పుడు ప్రభుత్వాలు వీరిని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి వారి జీవనోపాధికి ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని మత్స్య శాఖ మంత్రి అచ్చన్న నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

గిరిజన శాఖకు 13వేలకోట్లు కేటాయించడంపై హర్షం

కేంద్రం గిరిజన శాఖకు 13 వేల కోట్లు కేటాయించడం హర్షనీయం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో గిరిజన శాఖకు 13 వేల కోట్ల రూపాయలు కేటాయించడం రాష్ట్ర యానాది సంఘాల మహాకూటమి ఉపాధ్యక్షులు జయంపు కనకయ్య జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మాజీ కమిటీసభ్యులు ఎం మాలకొండ రెడ్డిఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశంసలతో అభినందనలు తెలిపారు ప్రధానమంత్రి జన్ జాతీయ ఉన్నత గ్రామం అభియాన్ అనే పథకం పేరు మీద దేశములోని గిరిజనుల సామాజిక ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు కొత్తగా ఈ పథకం ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో అరవై మూడు వేల గిరిజన గ్రామాల్లోని ఐదు కోట్ల ప్రజానీకానికి ఎంతగానో ప్రయోజనం చేకూర్చుందని తెలిపారు అలాగే 639 9 కోట్లను మారుమూల గ్రామాల్లోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ మెరుగైన వస్తువులను కల్పించడానికి ఈ కేటాయింపులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు భారత ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో నిరుపేదలైన గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి భారీ ఎత్తున బడ్జెట్ కేటాయింపులు ఉండటం వలన గిరిజనులు సామాజికంగా ఆర్థికంగా సాంస్కృతికంగా విద్య వైద్యంతదితర అంశాలపై అభివృద్ధి చెందటానికిఒక ప్రకటనలో ప్రధానమంత్రిని గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు ను అభినందనలు వారికి తెలియజేశారు

పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అంటూ కందుకూరు పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ల ఆధ్వర్యంలో ఈరోజు 205 రీజియన్ చైర్మన్ పర్యటన సందర్భంగా కందుకూరు పట్టణం విక్కిరాలపేట రోడ్డులో సుందరయ్య నగర్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేసి, మొక్కను నాటారు.ఒక ఆర్య వైశ్య చిరు వ్యాపార స్తురాలుకి పెద్ద గొడుగును అందజేశారు. ఒక పేద వైశ్యురాలికి ఒక నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, వస్త్రాలను అందజేసారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 205 %ా% రీజి యన్ చైర్మన్ కోటా రాము మాట్లాడుతూ కందుకూరు వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు వారి విద్యాభివృద్ధికి అవసరమైన వస్తువులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా మురళి మాట్లా డుతూ ఆర్యవైశ్యులు అంటే సేవకు,త్యాగానికి, శౌర్యానికి, దాన గుణానికి ప్రతిరూపాలని,శ్రీ వాసవి మాత అమ్మవారి చల్లని ఆశీ స్సులు అందరికి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు(ఎల్ ఐ సి ఏజెంట్), సెక్రటరీ ఇన్నమూరి శ్రీనివాసులు, ట్రెజరర్ చీధెళ్ళ కృష్ణ,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కొత్తూరి నటరాజకుమారి, సెక్రటరీ నారాయణ సుకన్య, ట్రెజరర్ పేరూరి లలిత,ఆర్.సి. గుర్రం మంజుల కుమారి, జెడ్. సి. కోట వెంకటేశ్వర్లు, స్కూలు చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి సమావేశం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నెల్లూరు నగరంస్థానిక ట్రంకు రోడ్డు శివాజీసెంటర్ టీవీఎస్ కళ్యాణ్ నందుగురువారంవిక్రమసింహపురిగణేష్ఉత్సవసమితిఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీని వినాయక చవితిసందర్భంగా ఉత్సవాల ముందస్తుఏర్పాట్లపై కార్యవర్గసమావేశం నిర్వహించారు.అధ్యక్షులు పిట్టి సత్యనాగేశ్వరరావు అధ్యక్షతన జరిగినసమావేశంలో సెప్టెంబర్ 7వతేదీ వినాయక చవితి సందర్భంగా నెల్లూరు నగరంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవనిర్వహణను7సెప్టెంబరునుంచిఐదురోజులపాటు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, ముగింపుగా నిమజ్జనోత్సవం 5వ రోజుసెప్టెంబర్11వ తేదీ నెల్లూరు స్వర్ణాల చెరువు ఇరుకళ పరమేశ్వరి దేవస్థానం స్వర్ణ లింగేశ్వర స్వామి వారి దేవస్థానం వద్దనున్న గణేష్ ఘాట్ వద్దజరుగును.నెల్లూరు నగరంలో అన్నీ కూడళ్ళలో ప్రతిష్టించిపూజించినతాత్కాలిక గణ నాథులను సామూహికంగానిమజ్జనంఉత్సవం నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ఆగస్టు 4వ తేదీ నెల్లూరు నగరంలోని వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెల్లూరు నగరంలోని అన్ని కూడళ్లలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవ నిర్వాహకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు భయ్యా వాసు, ప్రధానకార్యదర్శి పిసురేంద్రరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు వేలూరు మహేష్, రాళ్ల బండి నవీన్, కొండపల్లి శ్రీకాంత్, మండ్ల ఈశ్వరయ్య,ఏవిఆర్ మోహన్రావు, ఐవిసుబ్రహ్మణ్యం,బిఎస్.రంగరాజన్,హర్షవర్ధన్,డిటిహరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టిప్పుసుల్తాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

సిపిఐ నెల్లూరు నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరునగరంలో టిప్పు సుల్తాన్ విగ్రహంఏర్పాటుచేస్తాంసిపిఐ నెల్లూరునగరసహాయకార్యదర్శిసయ్యద్ సిరాజ్. సిపిఐ కార్యాలయంలోవివిధ ప్రజా సంఘాలతోకలిసి గురువారంఏర్పాటుచేసినవిలేఖరులసమావేశంలోసిరాజ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భరతమాత ముద్దుబిడ్డ టిప్పు సుల్తాన్ విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని మేము అధికారం కలుస్తుంటే బిజెపి నాయకులు టిప్పు సుల్తాన్ విగ్రహం ఏర్పాటు చేసే దానికి వీల్లేదు అనిఒప్పుకోమనిఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్దగ్గర తిరుగుతున్నారు. బిజెపినాయకులకునా సూటిప్రశ్న చరిత్ర తెలుసుకోండి చరిత్రని వక్రీకరించకండి టిప్పు సుల్తాన్ దేశద్రోహిఅనిమీదగ్గర ఆధారాలు ఏమైనా ఉంటే చర్చకురండి జాతిపిత మహాత్మా గాంధీని చంపింది గాడ్సేఆ గాడ్సని మీరు ఆరాధించడం నిజమా కాదా మీకు నిజంగా దేశభక్తి ఉంటే గాడ్స అని ఆరాధిస్తారా గాడ్స విగ్రహాలకి పూలమాలలు వేస్తారాఏదైనామీదేశభక్తి బిజెపి పాలితరాష్ట్రంమణిపూర్లోఇద్దరు మహిళలన్నీ అర్ధ నగ్నంగా ఊరేగించిఅత్యాచారంచేస్తే బిజెపినాయకులుమణిపూర్ లోజరిగినసంఘటనఅన్యాయంఅని ఒక్కరు చెప్పలేదు భారత్ మాతాకీ జై అంటారు కదామణిపూర్లోఉన్నమహిళలు మన భారత్ మాతాలు కాదా నాడుగుజరాత్ లో వేలమంది ముస్లింలను చంపారు 22 సంవత్సరాల నుండి బల్కిస్ భానుపైన జరిగినఅత్యాచారానికి న్యాయపోరాటం ఇప్పటికి చేస్తూనే ఉంది ఇవన్నీ మీకు కనిపించదు ఇప్పుడు చెప్పండి ఎవరుదేశభక్తులు ఎవరుదేశద్రోహులు టిప్పు సుల్తాన్ విగ్రహం నగరం ఏర్పాటులో ఏర్పాటు చేసే మా ప్రయత్నంలో మీరు అడ్డు రావడం ప్రజాస్వామ్యం అనిఅని సిరాజ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జియా,ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్,ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, మైనార్టీ నాయకులు మౌలానా అజీజ్, సర్దార్, ముదివర్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్లకు దరఖాస్తుల ఆహ్వానం:పశువైద్యాధికారి రాఘవేంద్ర

విశాలాంధ్ర-వరికుంటపాడు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు కోళ్ల ఆవాసాల నిమిత్తం మినీ గోకులం షెడ్లను మంజూరు చేయడం జరిగిందని పశు వైద్యాధికారి రాఘవేంద్ర తెలిపారు. జిల్లావ్యాప్తంగా 1300 షెడ్లు మంజూరయ్యాయని వరికుంటపాడు మండలానికి 25 మినీ గోకులం షెడ్లు కేటాయించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

రాష్ట్ర మంత్రి లోకేష్‌ను కలిసిన రమణయ్య

విశాలాంధ్ర-ఉదయగిరి : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు పి.వి రమణయ్య గురువారం రాష్ట్ర రాజధాని అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో మర్యాదపూర్వ కంగా మంత్రిని కలిశారు సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ ఒకటి రెండు,మూడు,తరగతులను అంగన్వాడీలలోను, నాలుగు ఐదు తర గతులను హై స్కూల్ కలపటం వలన, హైస్కూల్ దూరంగా ఉన్నందున, చిన్నపిల్లలు ఉన్నత పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారని తెలిపారు పాఠశాలలు మూతపడుతూ ఉండటంతో విద్యార్థులు డ్రాపోర్ట్స్ గా మిగిలిపోతున్నారని మంత్రి తెలిపారని అన్నారు, ఒకటి,రెండు,మూడు నాలుగు,ఐదు తరగతులను అలాగే ఉంచి, ప్రాథమిక పాఠశాలలను కొనసాగించుటకు జీవో తేవాలని, తద్వారా డ్రాపోర్ట్స్ శాతం తగ్గుతుందని మంత్రికి తెలియ పరచడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు.

వీధి కుక్కల విషయంలో చికిత్స కంటే నివారణే మేలు - పొడపాటి చక్రి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఇటీవలి సమయంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పట్టణంలో 18 నెలల బాలుడు వీధి కుక్కల బారిన పాడి ప్రాణాలు కోల్పోయాడు. తెలంగాణ హై కోర్టు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేసి, స్టెరిలైజేషన్ ఒక్కటి చేస్తే సరిపోతుందా, సరైన ఆహారం దొరకక వీధి కుక్కలు ఇలా దాడికి పాల్పడుతున్నాయని చెప్పడం జరిగింది. వెంటనే తెలంగాణ ప్రభుత్వం బ్లూ క్రాస్ వారితో సంప్రదింపులు జరిపి, మిగతా రాష్ట్రాలలో ఏ విధంగా ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్న అధ్యయనం చెప్పటింది. ప్రస్తుతం వీధి కుక్కల కోసం ప్రతీ ఏరియాలో ఫుడ్ షెల్టర్స్ మరియు ఎక్కడైనా సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్స్ ద్వారా మున్సిపాలిటీ సిబ్బందికి తెలియజేస్తే వారు వచ్చి కుక్కలను తీసుకెళ్లి స్టెరిలైజ్ చేయడం వంటి కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రధాన నష్టం జరగకముందే వీధి కుక్కల సమస్య పరిష్కారం కోసం మన రాష్ట్రంలో కృషి చేయాలని కందుకూరు నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఇంచార్జి పొడపాటి చక్రి అభ్యర్థించారు.

పెద్ద చెరువులో పైప్ లైన్‌కు తీసిన కాల్వను మూయించిన అధికారయంత్రాంగం

విశాలాంధ్ర - రాపూరు : రాపూరులోని పెద్ద చెరువులో అదికారులఅనుమతి లెకుండా పైపు లైన్ కొరకు తీసిన కాలువను సిబ్బందితో కలిసి ఇరిగేషన్ ఏఈ సర్దార్ పూడ్చివేశారు. ఈ విషయంపై ఏఈ సర్దార్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద చెరువు కట్టకు 55 మీటర్లు దూరంలో 3 కిలో మీటర్ల వరకు పైప్ లైన్ లాగేందుకు కాల్వలు తీశారు. చెరువుకు సమీపంలోని నవాబుపేట గ్రామ ప్రజలందరు విజ్ఞప్తి మేరకు కాలువను మూయించారు..చెరువు కట్టకు ఎటువంటి ఇబ్బంధిలేదని ఏఈ తెలిపారు.సదరు రైతులను రాపూరు తాహసిల్దార్ కార్యాలయానికి పిలిచి ఆర్ ఐ సతీష్ రైతులకు అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి దగ్గర మండల రెవిన్యూ ఇన్స్ పెక్టర్ సతీష్ కుమార్ స్టేట్ మెంట్ తీసుకున్నారు.

అరుంధతీ వాడకు వెళ్లేదారిలో చెత్తాచెదారం

విశాలాంధ్ర-రాపూరు: మేజర్ పంచాయతీ పరిధిలోని రాపూరు అరుంధతి వాడకు బజారువీధి నుంచి వెళ్లే రహదారిలో అరుంధతివాడకు వచ్చు డ్రైనేజీ కాలువ చెత్తా చెదారంతో పేరుకు పోయింది. దీంతో దుర్వాసనతో దోమలు ఉత్పత్తి అవుతున్నాయి. తద్వారా పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి చిన్న పిల్లలు,నివాసస్తులు దోమల బారినపడి విష జ్వరాలు, డెంగ్యూ మలే రియా లాంటి జ్వరాలతో బాధ పడుతున్నారు. సంబంధింత పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజ్ ని,పరిసర ప్రాంతాల చెత్తను తొలగించి అరోగ్య రక్షణ కల్పించాలని రాపూరు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ కోరింది.

భారత సైనికుల కార్గిల్ విజయానికి 25 ఏళ్లు

- నేడు కార్గిల్ విజయ్ దివస్

విశాలాంధ్ర- కొండాపురం : కార్గిల్ విజయ్ దివస్ భారత సైనిక వీరుల త్యాగఫలం. భారత సైనికులు కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించు కొనేందుకు సిద్ధమైంది.1999 జూలై 26న భారత సైనికులు శత్రు సైనికులను తరిమికొట్టి కార్గిల్ కొండలపై మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసిన చారిత్రక శుభదినం విజయ్ దివస్ అని సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. భారత సైనికుల ధైర్య సాహసాలు, వీరోచిత పోరాటాలు చూసి ప్రపంచం ఆశ్చర్యం పొందిన రోజు అని పేర్కొన్నారు. ఈ విజయం సాధనలో 527 మంది భారత సైనికులు వీర మరణం పొందడం గుండెలను పిండేసే వాస్తవం అని ఆవేదన వ్యక్తం చేశారు. భారత సైనిక శక్తి సామర్థ్యాలు, అకుంఠిత దీక్ష, కార్య దక్షత కార్గిల్ విజయం ద్వారా ప్రపంచానికి తెలిసిన రోజు అన్నారు. కార్గిల్ విజయం దేశ ప్రజలందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని పేర్కొన్నారు. 1999లో కార్గిల్ ఆక్రమించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి భారత్ విజయం మోగించింది.

రైతుకూలీ ఉద్యమ కార్యకర్త అచ్చక్కకు జోహార్లు..

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని నవాబుపేట గ్రామంలో జరిగిన అనేక ఆందోళనలలో ప్రత్యక్షంగా నిలబడి బాధ్యత వహించిన అచ్చుక్క ఈ నెల 24 తేది సాయంత్రం అనారోగ్యంతో మరణించింది. అణచబడిన దళిత కుటుంబంలో పుట్టి, అతి చిన్నవ యసులోనే భర్త, కూతురు మరణించినా కృంగిపోకుండా కూలి పనులు చేసుకుంటూ తన కాళ్ళపై తానునిల బడి ఒంటరిగా జీవిస్తూ వుండగా సంఘానికి పరిచయమైంది. సారా ఉద్యమం అనంతరం నవాబుపేటలో రైతుకూలీ సంఘం ఏర్పాటు చేసుకోవడంలో అచ్చమ్మది ప్రధా నపాత్ర. కంకర కార్మిక సంఘం ఏర్పరుచుకుని క్రషర్ యాజమానుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటంలో, సమ్మెలు, రాస్తారోకోలు చేసి, క్రషర్ పనులు బంద్ చేయించడంలో గట్టిగా నిలబడింది. పెత్తందార్ల నుంచి ఒత్తిడులను ఎదుర్కొంది. నవాబుపేట గ్రామ సంఘ నాయకు రాలిగా వుంటూ ఇతర గ్రామాలకు కూడా వెళ్లి కార్యక్రమాల్లో పాల్గొనేది. సంఘ చైతన్యంతో వుండేది. రాపూరు మత్స్యకారుల సంఘ కార్యక్రమాల్లో కూడా సహాయపడింది. పోలీసుల లాఠీ చార్జీలకు ఎదురు నిలిచింది. ఇదే గ్రామానికి చెందిన కామ్రేడ్ బలరామయ్య మరొక నిజాయితీ కలిగిన రైతుకూలీ సంఘం కార్యకర్త కొద్ది సంవత్సరాల క్రితమే ఆయన మరణించాడు. ఈ ఇద్దరూ రాపూరు ఏరియాలో జరిగిన అనేక ఆందోళనలలో ముందు వరుసలో వుంటూ సంఘం జెండానే కాకుండా, అవసరమైనపుడు కర్రను దృఢంగా ఎత్తిపట్టుకున్న కార్యకర్తలు. స్థానిక ఉద్యమ కార్యకర్తలను అడుగడుగునా కనిపెట్టుకుని వుంటూ అన్నం పెట్టి పోషించారు. రాపూరు ఏరియాలో ఉద్యమాలు జరిగిన ప్రతి గ్రామాల్లో ఇటువంటి మట్టిలో మాణిక్యాలను సంఘం సంపాదించుకుంది. దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నపుడు నాయకులను రక్షించుకోవడంలో వీరే ముందున్నారు. ఎర్రజెండాను పట్టుకున్న రోజునుంచి చివరి వరకూ రైతుకూలీ సంఘం అంటే అభిమానం తోనే జీవించింది అచ్చుక్క. గడచిన 30 సంవత్సరాలుగా జరిగిన రాష్ట్ర, జిల్లా కార్యక్రమాలన్నింటిలో భాగం పంచుకుంది. తాను అవస్థపడుతున్నది క్యాన్సర్‌తోనని తెలియక ఏలూరు మహాసభలకు రావాలని పట్టుబట్టింది. వైద్యం ఫలిస్తుందేమోనని సంఘం నాయకత్వం చేసిన ప్రయత్నానికి ఓపికగా సహకరించింది. కానీ చివరికి నిన్న వూపిరి ఆగిపోయింది. కామ్రేడ్ అచ్చుక్కకు జోహార్లు! వర్ధిల్లాలి ఎర్రజెండా.అనిరైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)రాపూరు ఏరియా జిల్లా రైతుకూలీ సంఘం కార్యదర్శి సునిత తెలియజేసారు.

నెల్లూరులో నేషనల్ హైవేపై ఫ్లైఓవర్లు, వెహికల్ అండర్ పాస్‌లు ఎప్పటికిపూర్తి : లోకసభలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లోక్‌సభలో నెల్లూరుని జాతీయరహదారిపై ఏర్పాటు చేయాల్సిన వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లపె ప్రశ్నలు వేశారు. గొలగమూ డిజంక్షన్, చింతారెడ్డిపాళెం జంక్షన్ బుజబుజ నెల్లూరు వద్ద రెండు వెహిక్యులర్ అండర్ పాసులు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి 2019లోఏదైనా ప్రతిపాదన ఉందా, ఉంటే దాని వివరాలు తెలియజేయాలన్నారు. అలాగే నెక్ట్స్ హైవే అథారిటీ సర్వే పూర్తి చేయడంలో జాప్యానికి గలకారణాలు, సర్వేలు పూర్తయ్యే సమయం, ప్రారంభించే సమయం పూర్తయ్యే తేదీలను తెలపాలని కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ లిఖిత పూర్వకంగా సమాధాన మిచ్చారు. గొలగమూడి జంక్షన్ వద్ద వెహిక్యులర్ అండర్పాస్, నెల్లూరుటి -జంక్షన్ వద్ద ఫ్లైఓవర్, సుందరయ్య కాలనీజంక్షన్ వద్ద సర్వీస్రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయని చెప్పారు అలాగే చింతారెడ్డిపాళెంలో వీయూపీ నిర్మాణానికి ఎలాంటి ప్రతిపాదనలేదని మంత్రి వివరిచారు.

ఎట్టకేలకు ప్రారంభమైన శుద్ధి జల ప్లాంట్

విశాలాంధ్ర-ముత్తుకూరు : మండలంలోని మామిడిపూడి దళిత వాడ వద్ద గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన శుద్ధి నీటి జలాల ప్లాంటు తిరిగి సుమారు 6 నెలల తర్వాత ప్రారంభమైంది. గురువారం స్థానిక తెలుగుదేశం నాయకులు మాచరెడ్డి శ్రీధర్ రెడ్డి, సుబ్బారావు, సృజన్ , కాకి బాబులు చొరవ తీసుకుని రిపేర్లు కారణంగా మూతపడిన ప్లాంట్ కు మరమ్మతులు చేయించి తిరిగి గ్రామస్తులకు తాగునీటి సమస్యను పరిష్కరించారు. ఈ వాటర్ ప్లాంట్ ఎన్నికల నోటిఫికేషన్ ముందు మరమ్మతులకు లోనైనది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో అప్పటి అధికార పార్టీ నాయకులు దానిపై శ్రద్ధ వహించలేదు. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ నుండి ప్రక్రియ పూర్తయి నేటికీ సుమారు ఆరు నెలలు తర్వాత అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులకు దళిత వాడికి చెందిన ప్రజలు మొరపెట్టుకోవడంతో వారు స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో ప్లాంట్కు మరమ్మతులు చేసి ఎస్సీ కాలనీవాసులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. ఈ ప్లాంట్ రిపేర్ కావడంతో పక్క గ్రామాలకు వెళ్లి మంచినీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉండేదని అందువల్ల తాము అనేక ప్రయాసలకు లోన్ అయ్యేవారు మని గ్రామస్తులు తెలిపారు.

దేశంలోనే మొదటిసారి మెదడులో రక్తస్రావానికి
ఎండోస్కోపీ ద్వారా శస్త్ర చికిత్స -న్యూరో సర్జన్ డా:వెంకట్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు అపోలో లో తొలిసారి సక్సెస్ చేసిన ప్రముఖ న్యూరో సర్జన్ డా.వెంకట్మెదడులోరక్త స్రావానికి ఎండోస్కోపీద్వారా శస్త్రచికిత్స చేశారు.ఆయనను అభినందించిన హాస్పిటల్స్ బృందం.ఈ సందర్భంగానెల్లూరు లోని అపోలో స్పెషలిటీ ఆసుపత్రిలో గురువారం నాడు పత్రికా విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్,అనాస్తిషియా విభాగాది పతి డాక్టర్ రాజమోహన్రెడ్డిలుపాల్గొన్నారు. న్యూరో సర్జన్ డాక్టర్ వెంకట్ మాట్లాడుతూ నెల్లూరు అపోలో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో 78 ఏళ్ళ వ్యక్తి మెదడులో రక్త స్రావానికి గురై వారం క్రితం అపోలోహాస్పిటల్ లోచేరారు.స్కాన్ పరిశీలించిన డాక్టర్లు అరుదైన ఆర్టరీవనోస్ మాలీఫార్మాషన్ అనే జబ్బు వల్లమెదడులో రక్తస్రావంఅయినట్లుగుర్తించారు.సాధారణంగాఇలాంటికేసులకుపెద్దఆపరేషన్ చేసిచికిత్సచేయవలసిఉంటుంది.కానీపేషెంట్వయసు78ఏళ్ళు కావడంతో పెద్దఆపరేషన్ చా లాక్లిష్టమైనదిఅవుతుంది,ప్రాణాపాయం కూడా ఉంటుంది. దీనిని పరిశీలించిన వైద్యులు ఎండోస్కోపీ ద్వారా నూతన పద్ధతిలోరక్తస్రావాన్నితొలగించి ఆర్టరీవనోస్ మాలీఫార్మాషన్ నినయంచేశారు.పెద్ద ఆపరేషన్ చేసినట్లయితే పేషెంట్ ఒక వారం వెంటిలేటర్లో ఆ తర్వాత ఐపీయూలో ఉండవలసి వచ్చేది. కానీ,ఎండోస్కోపీపద్ధతి ద్వారా చేసేచికిత్సకి పేషెంట్ ఒక మూడు రోజులలోనే డిశ్చార్జ్ అయ్యి కోలు కున్నాడు.ఈ సమావేశంలో వారితో పాటూ ఆసుపత్రి యూనిట్ హెడ్ బాలరాజు, వైద్యులు పాల్గొన్నారు.

మానవ మనుగడ మొక్కలే ఆధారం : ఉపకులపతి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:విక్రమసింహపురి విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ఉపకులపతి ఎస్.విజయభాస్కరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం నెలకొని ఉన్న ప్రతికూల పర్యావరణ పరిస్థితులలో పెద్దఎత్తున మొక్కల నాటడం, సంరక్షించడం ఎంతో అవశ్యకత ఉంద న్నారు.ప్రాణ వాయువును ఇచ్చే పచ్చని మొక్కలు లేకపోతే రానున్న రోజులలో మానవమనుగడకూడాకష్టమవుతుందన్నారు.గ్లోబల్ వార్మింగ్ నియంత్రించకపోతేజీవరాసులు,జలరాసులు,పక్షులమనుగడకుపెనుప్రమాదంవాటిల్లుతుందన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీరు విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపు నిచ్చారు.ఈ జిల్లా వాసులు కూడా మొక్కలు నాటటానికి ఇదే అనుకూల సమయమని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తను ప్రోగ్రామ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కే.సునీత, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ విజయ, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఆర్. మధుమతి, ఆచార్య జి. విజయఆనంద్ కుమార్ బాబు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కే.విద్యా ప్రభాకర్, నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ డాక్టర్ ఏ.మహేందర్ రెడ్డి,అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ జి.సుజయ్ కుమార్,డా.ఎస్ బి సాయినాథ్,డాక్టర్ బివి సుబ్బారెడ్డి, బోధన,బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

దోమల నివారణకు గంభూ షియా చేపల విడుదల

విశాలాంధ్ర-ఉదయగిరి : గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి దోమల నివారణ కొరకు గంభూ షియా చేపలను గురువారం విడుదల చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివ కల్పన ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని కోనేరు, ఆనకట్ట సమీపంలోని చెరువు, బాలాజీ నగర్ ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ కల్పన మాట్లాడుతూ నీటిలో నిల్వ ఉన్న దోమ లార్వాలను ఈ చేపలు ఆహారంగా తీసుకుంటాయని తద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టగలమని తెలిపారు. దోమల ద్వారా వ్యాపించే కీటక జనిత వ్యాధులైనా డెంగ్యూ,మలేరియా, చికున్ గున్యా, ఫైలేరియా తదితర వ్యాధులను నివారించవచ్చునన్నారు. దోమల నివారణ కొరకునిరంతరం శ్రమిస్తున్న గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని వైద్య సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సబ్ యూనిట్ అధికారి నౌషద్ బాబు, గండిపాలెం పి హెచ్ సి హెల్త్ ఎడ్యుకేటర్ కలసపాటి వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పరిరక్షకురాలు అంకమ్మ, ఆరోగ్య కార్యకర్తలు నూర్జహాన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మేయర్‌ను కలిసిన కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను కమిషనర్ సూర్య తేజ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. నగరపాలక సంస్థ మేయర్ చాంబర్లో ఆమెను కలిసి కమిషనర్ మొక్కను అందజేశారు. నగరపాలక సంస్థ కమిషనర్‌గా సూర్య తేజ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

వెంకట్రావుపల్లి ప్రాథమిక పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర -ఉదయగిరి : మండల పరిధిలోని వెంకటరావుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి గురువారం ఆకస్మికంగా పనిచేశారు ఈ సందర్భంగా పాఠశాలలోశిక్ష సప్తాహ్ నాలుగవ రోజు జరుగుతున్న కార్యక్రమాన్ని తిలకించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థుల పఠన అభ్యసన నైపుణ్యాలను, మధ్యాహ్నభోజన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్ష సప్తహ్ కార్యక్ర మాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన భిన్నత్వంలో ఏకత్వం, మన దేశ సంస్కృతి అభివృద్ధి, నృత్యాలు,జానపద గేయాలు ప్రదర్శ నలు చూస్తూ భిన్నత్వంలో ఏకత్వం అనేది మన దేశ ఔన్నత్యానికి నిదర్శనమని అన్ని మతాలు కులాలు, జాతులు ప్రజలు అందరూ ఒకటేనని, అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ఎన్నో మతాలు జాతులు ప్రజలు మన దేశంలో నివసిస్తున్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం పాటిస్తూ అందరూ ఒకటిగా ఉండడం మన దేశ గొప్ప లక్షణమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు వేసిన భిన్న త్వంలో ఏకత్వ ప్రదర్శన, విద్యార్థుల వేషధారణలు, హరిదాసు, ఎరుకుల స్వామి, సరస్వతీ దేవి వేషధారణలు చాలా బాగున్నావని ప్రధానోపాధ్యాయులు ఎం బలరామయ్య ఉపాధ్యాయులను అభినం దించారు.పాఠశాల పాఠశాల మౌలిక సదుపాయాల పురోగతి పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో నెల్లూరు జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు రూరల్, కావలి, కావలి రూరల్, ఆత్మకూరు, ఎ.ఎస్.పేట, కలువాయి, సైదాపురం, పొదలకూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ఇందుకూరుపేట, చేజర్ల, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, సంగం, అల్లూరు, దుత్తలూరు, వింజమూరు, కొడవలూరు, దగదర్తి

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 8074872332